

'చంద్రయాన్-3' లాంచింగ్ వీక్షణకు ప్రత్యేక బస్సులు

శ్రీకాకుళం : నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లో 'చంద్రయాన్-3' రాకెట్ లాంచింగ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు జిలా ప్రజా రవాణా అధికారి ఎ.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీహరికోటలోని అధికారులతో సమన్వయం చేసుకుని ప్రత్యేక అనుమతితో చంద్రయాన్-3ని ప్రత్యక్షంగా వీక్షించే సదుపాయం కలిగిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 12వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు శ్రీకాకుళం బస్‌స్టేషన్‌లో బస్సు బయలుదేరుతుందని పేర్కొన్నారు. రాకెట్ లాంచింగ్ ప్రదేశం, నేలపట్టు, పులికాట్ బర్డ్ శాంక్చువరీ, నెల్లూరు బీచ్, విజయవాడలోని కనకదుర్గమ్మ ఆలయాన్ని సందర్శించనున్నట్లు తెలిపారు. 14వ తేదీ రాత్రి ఎనిమిది గంటలకు శ్రీకాకుళం బస్‌స్టేషన్‌కు చేరుకుంటుందని పేర్కొన్నారు. ఒక్కొక్కరికి రూ.4,100 ఛార్జీగా నిర్ణయించినట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 7095040608, 9959225608, 9959225609, 7382917289 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.



చినుకు కినుక

చినుకు కినుక వహించింది. ఖరీఫ్ ప్రారంభమై నెల రోజులవుతున్నా వర్షం జాడ లేదు. దుక్కి దున్ని వర్షం కోసం అన్నదాతలు మేఘాల వైపు చూస్తున్నారు. వేసవి కాలంలో మాదిరిగా ఎండ వేడిమి ఉండడంతో నారు మడులు ఎండిపోతున్నాయి. మరోవైపు వడగాడ్పులు ఎక్కువగా ఉండడంతో ఖరీఫ్ సాగుకు ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయి. చెరువులూ ఎండిపోతున్నాయి. జలాశయాల్లో నీటి నిల్వలు అడుగంటుతున్నాయి. మేఘాలు మబ్బులు పట్టి ఊరించడం తప్ప ఆశించిన వర్షాలు పడకపోవడంతో... విత్తనాలు పడతాయో, లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. జూన్‌లో జిల్లాలో 48.4 శాతానికి పైగా వర్షపాతం లోటు కనిపిస్తోంది.

- జిల్లాలో ఖరీఫ్ సాగుకు ప్రతికూల పరిస్థితులు
- జూన్‌లో 48.4 శాతం వర్షపాతం లోటు
- 13 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు
- పంటల సాగు ఒక్క శాతమే

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు అనువైన వర్షం పడలేదు. అక్కడక్కడా కాస్తంత వర్షం పడినా, అది ఏ మాత్రం సాగుకు ఉపయోగపడలేదు. జూన్‌లో సగటున 134.9 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా, 69.6 మి.మీ మాత్రమే నమోదైంది. వర్షపాతం లోటు 48.4 శాతంగా ఉంది. గతేడాది ఇదే సమయానికి ఆశించిన మేర వర్షాలు కురవడంతో రైతులు విత్తనాలు వేయగలిగారు. ఈ ఏడాది వానలు రావాల్సిన సమయంలో రాకపోగా, వడగాలులు వీస్తుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గతేడాది జూన్‌లో 108.4 మి.మీ వర్షం కురిసింది. వర్షపాతం లోటు 19.6 మి.మీగా నమోదైంది. ప్రస్తుతం జిల్లాలో 13 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. మరో 13 మండలాల్లో వర్షపాతం లోటు ఉంది.

రెండు మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. సరుబుజ్జిలి, ఎల్.ఎన్ పేట మండలాల్లో మాత్రం అధిక వర్షం కురిసింది. జిల్లాలో 50 శాతానికి మించి వర్షపాతం లోటు ఉన్న మండలాలు 17 ఉన్నాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్న మండలాల్లో 90.5 శాతం లోటుతో జి.సిగడాం మండలం మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో పొందూరు (84.7 శాతం), లావేరు (84.2 శాతం), గార (82.4 శాతం) ఉన్నాయి.

2023 ఖరీఫ్‌లో సాగు వివరాలు

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులవుతున్నా, వర్షాభావంతో సాగు లక్ష్యం నీరుగారుతోంది. జిల్లాలో అన్నిరకాల పంటలు కలిపి 4,37,153 ఎకరాల్లో వేయాలని లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 4,590 ఎకరాల్లో (ఒక్క శాతం) మాత్రమే రైతులు వేయగలిగారు. ఇందులో వరి 3,98,750 ఎకరాలకు గానూ 1975 ఎకరాల్లో సాగైంది. వర్షాభావ పరిస్థితులతో సజ్జలు, రాగు, కందులు, పెసలు, మినుములు, నువ్వులు, చెరకు, పత్తి విత్తనాలను ఒక్కచోటా వేయలేకపోయారు. మొక్కజొన్న పంటను 26,375 ఎకరాల్లో వేయాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా, 2,512.5 ఎకరాలో (పది శాతం) మాత్రమే వేశారు. వేరుశనగ పంటను 1333 ఎకరాల్లో వేయాల్సి ఉండగా, 98 ఎకరాలు (ఏడు శాతం), గోగు పంటను 258 ఎకరాలకు గానూ ఐదెకరాల్లో (రెండు శాతం) మాత్రమే వేయగలిగారు.

కేటగిరీ	జూన్ 2022 మండలాలు	జూన్ 2023 మండలాలు
తీవ్ర వర్షాభావం	5	13
వర్షపాతం లోటు	11	13
సాధారణ వర్షం	9	2
అధిక వర్షం	5	2

రిజర్వాయర్లలో పడిపోతున్న నీటిమట్టం నిల్వలు


వర్షాభావ పరిస్థితులు, అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో, జిల్లాలోని రిజర్వాయర్లు, బ్యారేజీల్లో నీటిమట్టం నిల్వలు పడిపోతున్నాయి. హిరమండలం మండలంలోని గొట్టాబ్యారేజీ పూర్తి సామర్థ్యం 0.66 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 0.52 టిఎంసిల నీటి లభ్యత మాత్రమే ఉంది. మడ్డువలస రిజర్వాయర్ సామర్థ్యం 3.37 టిఎంసిలు కాగా ప్రస్తుతం 0.07 టిఎంసిలకు పడిపోయింది. తోటపల్లి రిజర్వాయర్ 2.50 టిఎంసిల నీరు లభ్యం కావాల్సి ఉండగా, ప్రస్తుతం 2.03 టిఎంసిల నీరు ఉంది.

'అల్లూరి' జీవితం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. అల్లూరి 126వ జయంతిని కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో మహోజ్వల శక్తిగా, గిరిజనుల హక్కుల రక్షణ కోసం ఉద్యమించిన అల్లూరి నేటితరానికి స్ఫూర్తిదాయకమన్నారు. 27 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఢీకొన్నారని చెప్పారు. మన్యం వాసుల కష్టాలను కడతేర్చడానికి తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాడారని చెప్పారు. కార్యక్రమంలో డిఆర్ఒ పి.మురళీకృష్ణ, డిఎస్ఒ వెంకటరమణ, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనురాధ, కలెక్టరెట్ ఎఒ రాజేశ్వరరావు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి ఎస్‌పి జి.ఆర్ రాధిక పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల పాలిట సింహస్వప్నంగా నిలిచారన్నారు. గిరిజనుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఎఎస్‌పిలు టి.పి విఠలేశ్వరరావు, జె.తిప్పేస్వామి, డిఎస్‌పిలు వై.శృతి, ఎస్.బాలరాజు, సిఐలు, ఆర్ఐ, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



అల్లూరి చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న జెసి నవీన్

విద్యుత్ ఛార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీల భారంపై శ్రీకాకుళం ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. శ్రీకాకుళం నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద బ్యాలెట్ నిర్వంచడంతో పాటు సంతకాలను సేకరించారు. పాదచారులు, వాహన చోదకులు ఆగి మరీ బ్యాలెట్, సంతకాలు చేశారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పలురకాల పనులపై అటువైపు వచ్చిన వారు బ్యాలెట్ వేసేందుకు ఆసక్తి చూపారు. డే అండ్ నైట్ కూడలి వద్ద బుధవారం బ్యాలెట్, సంతకాల సేకరణ చేపట్టనున్నామని నిర్వాహకులు చెప్పారు. కార్యక్రమంలో ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తమ్మాన భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి ఎం.ఆదినారాయణమూర్తి, సభ్యులు వి.జి.కె మూర్తి, కె.శ్రీనివాస్, పలు కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, బ్యాంకు, ఎల్ఐసి, పోస్టల్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సంతకం చేస్తున్న విద్యుత్ వినియోగదారుడు

పారదర్శకంగా సంక్షేమ పథకాలు

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. నగరంలోని హడ్కోకాలనీ, గార మండలం రామచంద్రాపురం, శాలిహుండం, శ్రీకాకుళం రూరల్ మండలంలోని పొన్నాంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ఏదైనా కారణాలతో అందుకోలేకపోతే, అటువంటి వారికి జగనన్న సురక్ష ద్వారా సత్వరమే పరిష్కారం అందిస్తున్నట్లు తెలిపారు. సాంకేతికంగా ఇబ్బందులు ఉంటే, వాటిని సరిదిద్దుకునేందుకు చక్కటి అవకాశమన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ ప్రజాదరణను చూసి టిడిపి నాయకులు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. గతంలో ఏనాడూ ఈవిధంగా పారదర్శక పాలన చంద్రబాబు అందించగలిగారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కళింగ వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ అంధవరపు సూరిబాబు, ఎంపిపి అంబటి నిర్మల, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, మాజీ జెడ్‌పిటిసి చిట్టి జనార్ధనరావు, ఎంపిడిఒ రఘు, తహశీల్దార్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



ధ్రువపత్రాలను అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం లీగల్, ఇచ్ఛాపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అపరిష్కృతంగా ఉన్న న్యాయవాదుల సమస్యలను కాలపరిమితి ఆధారంగా పరిష్కరించాలని బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యానారావు, ఐఎఎల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కూన అన్నంనాయుడు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ నగరంలోని జిల్లా కోర్టు ఎదుట, ఇచ్ఛాపురంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయవాదులు మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం, న్యాయవాదుల సంక్షేమ నిధి మొత్తాన్ని రూ.పది లక్షలకు పెంచాలని కోరారు. న్యాయమూర్తుల మాదిరిగానే న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం కావాలన్నారు. న్యాయవాదుల సంక్షేమ నిధికి పెండింగ్‌లో ఉన్న రూ.75 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లా నేస్తం పథకానికి అర్హులైన వారందరికీ వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి పొన్నాడ రాము, ఉపాధ్యక్షులు జి.చంద్రమౌళి, కార్యదర్శి చిన్నారావు, లైబ్రరీ కార్యదర్శి ఎం.భవానీప్రసాద్, మహిళా ప్రతినిధి హరిప్రియ, కోశాధికారి ఎ.లక్ష్మీనారాయణ, ఐఎఎల్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు నాగరాజ్ పాత్రో, కె.ప్రసాద్, ఎన్.వి.ఎస్ రంగారావు, ఎ.భైరాగి తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

దిశ సైబర్ కవచ్‌తో సైబర్ మోసాలకు చెక్

ఎస్‌పి జి.ఆర్ రాధిక

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సైబర్ మోసాలకు చెక్ పెట్టేలా దిశ సైబర్ కవచ్ సాఫ్ట్‌వేర్ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎస్‌పి జి.ఆర్ రాధిక అన్నారు. జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండేలా జిల్లా పోలీస్ కార్యాలయంలో దిశ సైబర్ కవచ్ మానిటర్‌ను ఏర్పాటు చేశామని, ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దిశ సైబర్ కవచ్ మానిటర్‌ను ఎస్‌పి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సైబర్ మానిటర్‌కు కనెక్ట్ చేసి స్కాన్ చేస్తే అందులో ఉన్న వైరస్, సైబర్ మాల్వార్‌తో పాటు తెలియకుండా ఇన్‌స్టాల్ అయిన యాప్‌లను గుర్తించి తొలగించవచ్చని, జిల్లా ప్రజలు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. యాప్‌లు, వైరస్, మాల్‌వేర్‌ను గుర్తించి, తొలగించేందుకు మరో సరికొత్త విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందని చెప్పారు. మొబైల్ ఛార్జింగ్ పిన్ నుంచి యుఎస్‌బి కేబుల్ ద్వారా సైబర్ కవచ్ మెషిన్‌కు అనుసంధానం చేస్తే, ఆ మొబైల్‌లో ఉన్న సమాచారాన్ని బట్టి వైరస్‌ను గుర్తిస్తుందన్నారు. మొబైల్‌లో తెలియకుండా యాప్‌లు, సాఫ్ట్‌వేర్‌లను గుర్తిస్తుందని, వాటిని వెంటనే డిలీట్ చేసుకోవచ్చని చెప్పారు. సైబర్ మోసాలకు గురికాకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ వీటి సేవలు పొందవచ్చని చెప్పారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ మోనిటర్ ద్వారా ఎటువంటి వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించబడదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పిలు టి.పి విఠలేశ్వర్, జె.తిప్పేస్వామి, డిఎస్‌పిలు వై.శృతి, ఎస్.బాలరాజు, పరిపాలన అధికారి గోపీనాథ్, సిఐలు బి.ప్రసాదరావు, శ్రీనివాసరావు, సన్యాసినాయడు, పి.శ్రీనివాసరావు, సత్యనారాయణ, ఆర్ఐలు ఉమామహేష్, బి.ప్రదీప్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



దిశ సైబర్ కవచ్ మెషిన్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌పి రాధిక

రాష్ట్రంలో అసమర్థ పాలన

ఎంపీ రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి - కవిటి

రాష్ట్రంలో అసమర్థ పాలన సాగుతోందని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు విమర్శించారు. మండలంలోని బెలగాంలో రూ.ఎనిమిది లక్షలతో నిర్మించిన సామాజిక భవనాన్ని ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. అనంతరం మండలంలోని వరక పంచాయతీ నర్తుపుట్టుగ, బొరివంక గొనపపుట్టుగలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్తుపుట్టుగలో 17 కుటుంబాలు, బొరివంక గొనపపుట్టుగకు చెందిన మాజీ ఎంపిటిసి శమళ్ల సర్వేశ్వరరావు తన అనుచరులతో పాటు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఈ నాలుగేళ్లలో రాష్ట్రం 40 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. అభివృద్ధి అనే పదం పక్కనపెట్టి, అందిన కాడికి దోచుకో అన్న సిద్ధాంతాన్ని వైసిపి ప్రభుత్వం పాటిస్తోందని విమర్శించారు. అసమర్థ పాలన, అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారని ధ్వజమెత్తారు. బంగారు భవిష్యత్ ఉన్న రాష్ట్ర యువతరానికి దశ, దిశ లేకుండా చేశారన్నారు. ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యమని, దాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రజానీకం వచ్చే ఎన్నికల్లో టిడిపిని అఖండ మెజారిటీతో గెలిపించనున్నారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ మాట్లాడుతూ భవిష్యత్ బాగుండాలంటే బాబు రావాలని, రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో పయనించాలంటే టిడిపిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు మెండ దాసునాయుడు, టిడిపి నాయకులు మణి చంద్రప్రకాష్, సీపాన వెంకటరమణ, పొందల కృష్ణారావు, బెందాళం రమేష్, విజయకృష్ణ, లోళ్ల శ్రీను, సంతోష్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎంపీ రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అశోక్

నేడు పాఠశాలలు పనిచేయాలి

డిఇఒ తిరుమల చైతన్య

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు అకడమిక్ క్యాలండర్ ప్రకారం ఈనెల ఐదో తేదీన తప్పనిసరిగా పనిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎటువంటి సెలవు ఇవ్వబడదని స్పష్టం చేశారు. ఆదేశాలను అతిక్రమించిన యాజమాన్యాలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ల ఖాళీలకు సంబంధించి ఉద్యోగోన్నతుల కౌన్సెలింగ్‌ను ఈనెల ఐదో తేదీన స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలురు)లో ఉదయం పది గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి వెబ్‌సైట్‌లో పొందుపరిచిన జాబితాలోని ఉపాధ్యాయులు వారి ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు సర్వీసు పుస్తకాలతో హాజరు కావాలని కోరారు.

నేటి నుంచి జీడి పరిశ్రమలు బంద్

పిసిఎంఎ అధ్యక్షులు ఎం.సురేష్ కుమార్

ప్రజాశక్తి - పలాస

అంతర్జాతీయ, దేశీయ స్థాయిలో జీడిపప్పు ధరలు తగ్గుముఖం పట్టడంతో అనివార్య పరిస్థితుల్లో నేటి నుంచి ఆగస్టు ఒకటో తేదీ వరకు జీడి పరిశ్రమల బంద్ పాటిస్తున్నట్లు పిసిఎంఎ అధ్యక్షులు మల్లా సురేష్ కుమార్ తెలిపారు. స్థానిక జీడిపప్పు ఉత్పత్తిదారుల సంఘం సమావేశ మందిరంలో సురేష్ కుమార్ అధ్యక్షతన పలాస, ఇంగిలిగాం, హరిపురం, మందస, వజ్రపుకొత్తూరు మండలాల వ్యాపారుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు రాష్ట్రాల్లో జీడి పరిశ్రమలు బంద్ పాటించాయని తెలిపారు. పలాస నియోజవకర్గంలో 350కు పైగా జీడి పరిశ్రమలు ఉన్నాయన్నారు. ఇక్కడి కార్మికులకు పెద్దసంఖ్యలో ఉపాధి కల్పిస్తున్నాయని చెప్పారు. జీడిపప్పుకు మార్కెట్‌లో గిరాకీ లేకపోవడంతో, కేజీకి రూ.150 నుంచి రూ.200 వరకు తగ్గిందన్నారు. నెల రోజుల బంద్ తర్వాత మార్కెట్ పరిస్థితి ఆశాజనంగా ఉంటుందని ఆశిస్తున్నామన్నారు. 15 రోజుల తర్వాత మరోమారు వ్యాపారులు, వ్యాపార సంఘ నాయకులు సమావేశమై, అప్పటికి జీడిపప్పు రేట్లు పెరిగితే పరిశ్రమలను తెరుస్తామన్నారు. లేకుంటే ఆగస్టు ఒకటో తేదీ వరకు మూసివేస్తామని స్పష్టం చేశారు. బంద్‌లో ఎటువంటి దురుద్దేశం లేదన్నారు. బంద్‌కు కార్మికులు, రైతులు సహకరించాలని కోరారు. సమావేశంలో పిసిఎంఎ కార్యదర్శి కె.వి శివకృష్ణ, ఇంగిలిగాం పారిశ్రామికవాడ అధ్యక్షులు మల్లా రామేశ్వరరావు, కార్యదర్శి తూముల శ్రీనివాసరావు, జీడి వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న జీడి వ్యాపారులు



మాట్లాడుతున్న జెసి నవీన్

కల్తీ లేని ఆహార పదార్థాలు విక్రయించాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఆహార విక్రేతలు కల్తీ లేని నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే ప్రజలకు విక్రయించాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ సూచించారు. నగరంలోని బాపూజీ కళామందిర్‌లో మెప్మా, ఆహార కల్తీ నియంత్రణ శాఖల సమన్వయంతో మంగళవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆహార విక్రేతలందరూ తప్పనిసరిగా ఎఫ్ఎస్-ఎస్ఎఐ, ఎన్ఎఎస్‌విఐ నుంచి శిక్షణ తీసుకోవాలని చెప్పారు. నగరంలోని నెహ్రూ యువ కేంద్రంలో ఈనెల నాలుగు నుంచి ఎనిమిదో తేదీ వరకు ఆహార తయారీ వీధి వ్యాపారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. నగరంలోని 500 మంది స్ట్రీట్ ఫుడ్ వెండర్లకు శిక్షణా కార్యక్రమము నిర్వహించాలని సూచించారు. శిక్షణ ముఖ్య ఉద్దేశం హైజనిక్ ఫుడ్ పంపిణీ చేయడమేనన్నారు. టిఫిన్, బజ్జీలు, చాట్, పానీపూరి, పళ్లరసాలు తయారు చేసే చిరు వ్యాపారులకు శిక్షణ ఫుడ్ వెండింగ్ సర్టిఫికెట్, అప్రోన్, క్యాప్, శానిటైజర్లను అందజేయనున్నట్లు వివరించారు. వ్యాపార అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెప్మా పీడీ ఎం.కిరణ్ కుమార్, ఫుడ్ కంట్రోలర్ అధికారి కె.వెంకటరత్నం, ఎన్ఎఎస్‌విఐ సిబ్బంది వసీం, లేబర్ ఆఫీసర్ శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT TEKKALI.
S.O.P./2022

Between:
1. Talagana Prasanthi, W/o late Krishna, aged about 43 years, Hindu, Household duties, resident of Door No.1-122, Kovela Veedhi, Yethurallapadu Village, Peddabammidi Post, Kotabommali Mandal, Srikakulam district, Aadhar Card No.8851 3011 9712.
2. Talagana Bhargava Naidu, S/o late Krishna, aged about 25 years, Hindu, resident of Door No.1-122, Kovela Veedhi, Yethurallapadu Village, Peddabammidi Post, Kotabommali Mandal, Srikakulam district, Aadhar Card No.8550 9082 1906.
--Petitioners.
And:
Nil --Respondent.

పై నెంబరు గల పిటిషన్ లో పిటిషనర్స్ సక్షన్ సర్టిఫికెట్ కొరకు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున సదరు పిటీషన్‌లో ఎవరికైన ఎట్టి అభ్యంతరములున్నచో **తే॥21-07-2023 ఉ॥ 10: 30 ని॥ లకు** పైన తెలిపిన కోర్టు యందు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై తెలియజేయవలెను . లేనియడల మీ పరొక్షమందు తీర్మానించబడును.

కె. సింహాచలం
అడ్వకేట్, శ్రీకాకుళం,
సెల్ : 9059808685, 9440257845.

SUIT SUMMON
(Order V Rule 4, 5 C.P.C)
IN THE HONOURABLE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE (EXCISE-COURT) SRIKAKULAM.
O.S. 316/ 2020.

Between:
Sivvala Durga Bai --Plaintiff
And : **Meesala Radhika & Others**
--Defendants

To, Defendants :-
(1). Meesala Radhika, wife of late Srinivasa Rao, (2) .Meesala Venkata Sai Rohith,S/o. Srinivasa Rao,(3) .Meesala Sai Venkata Vivek, S/o. Srinivasa Rao, (4) .Meesala Varalamma, M/o.late Srinivasa Rao,
(2 & 3 defendants are being minors represented by their mother and next friend 1st defendant Meesala Radhika)
(All the defendants are residing at Door No.3-16-2, Gariki Palem(vill), Ranas thaam (M),Srikakulam Dist.)

పై నంబర్ దావా లో వాది నుండి మీసాల శ్రీనివాసరావు తన జీవిత కాలంలో ప్రామిసారీ నోటు మూలంగా అప్పుగా పైకం పుచ్చుకొని తదుపరి సదరు ప్రామిసారీ నోటు క్రింద యెట్టి జమ చెయ్యకుండా కాలం చేసివున్నారు సదరు కాలం చేసిన మీసాల శ్రీనివాసరావు గారికి మీలో 1వ ప్రతివాది భార్యన్ను, 2 మరియు 3 ప్రతివాదులు కుమారులున్ను , 4వ ప్రతివాది తల్లిగారున్నూ అయివుండి, సదరుకాలంచేసిన మీసాల శ్రీనివాసరావు గారి యావదాస్తులకు వారసులై అనుభవిస్తున్నారు. కావున వాది బాకీ తీర్చవలసిన భాధ్యత మీపై వున్నందున సదరు కాలం చేసిన మీసాల శ్రీనివాసరావు గారికి ఆస్తులు పై వాదిపరమున డిక్రీ జారీ చేయించమని కోరుచూ శ్రీ కోర్టులో పై నంబరు దావా దాఖలు చేసివున్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం **తే.25-07-2023 దీ కి వాయిదా అయి వున్నది.** కావున వాయిదా నాడు **పగలు 10-30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని యిందు మూలంగా తెలియ పరచడమైనది.

SUDHA SURYA RAO
KARANAM APPALANAIDU
Advocates for plaintiff,
Srikakulam.

Order -32 rule -3 C.P.C , NOTICE IN THE HONOURABLE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE (EXCISE-COURT) SRIKAKULAM.
I.A.302/2020 in O.S. 316/ 2020.

Between :
Sivvala Durga Bai
--Petitioner/Plaintiff
And :
Meesala Radhika & Others...
--Respondents/ Defendants
To, Respondents :-
(1). Meesala Radhika, wife of late Srinivasa Rao, (2) .Meesala Venkata Sai Rohith,S/o. Srinivasa Rao,(3) .Meesala Sai Venkata Vivek, S/o. Srinivasa Rao,
(2 & 3 defendants are being minors represented by their mother and next friend 1st defendant Meesala Radhika)
(All the defendants are residing at Door No.3-16-2, Gariki Palem(vill), Ranasthalam (M),Srikakulam Dist.)

పై నంబర్ దావా లో వాది నుండి మీసాల శ్రీనివాసరావు తన జీవిత కాలంలో ప్రామిసారీ నోటు మూలంగా అప్పుగా పైకం పుచ్చుకొని తదుపరి సదరు ప్రామిసారీ నోటు క్రింద యెట్టి జమ చెయ్యకుండా కాలం చేసివున్నారు. సదరు కాలం చేసిన మీసాల శ్రీనివాసరావు గారికి మీలో 1వ ప్రతివాది భార్యన్ను, 2 మరియు 3 ప్రతివాదులు కుమారులున్ను అయివున్నారు. సదరు కాలంచేసిన మీసాల శ్రీనివాసరావు గారి యావదాస్తులకు వారసులై అనుభవిస్తున్నారు. కావున వాది బాకీ తీర్చవలసిన భాధ్యత మీపై వున్నందున సదరు కాలం చేసిన మీసాల శ్రీనివాసరావు గారికి ఆస్తులు పై వాదిపరమున డిక్రీ జారీ చేయించమని కోరుచూ శ్రీ కోర్టులో పై నంబరు దావా దాఖలు చేసివున్నారు. సదరు దావా లో 2 మరియు 3 ప్రతివాదులు మైనరులు అయినందున వారి ఇరువురి తరపున వారి తల్లి మరియు సంరక్షణకురాలైన పై నంబరు దావాలో 1వ ప్రతివాదిని గార్డియను గా నియమించమని కోరుచూ పై నంబరుగా పిటిషను దాఖలు చేసివున్నారు. సదరు పిటిషను మీ హాజరు నిమిత్తం **తే.25-07-2023 దీ కి వాయిదా అయి వున్నది. కావున వాయిదా నాడు పగలు 10-30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని యిందు మూలంగా తెలియ పరచడమైనది.

SUDHA SURYA RAO
KARANAM APPALANAIDU
Advocates for plaintiff,
Srikakulam.


బ్రోచర్‌ను విడుదల చేస్తున్న మంత్రి ధర్మాన

15 నుంచి రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని న్యూ సెంట్రల్ స్కూల్ వేదికగా ఈ నెల 15,16 తేదీల్లో రాష్ట్రస్థాయి ఓపెన్ చదరంగం పోటీలు నిర్వహించడం శుభ పరిణామమని, ఈ పోటీలను విజయవంతం చేయాలని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు పిలుపునిచ్చారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో పోటీలకు సంబంధించిన బ్రోచరును మంగళవారం విడుదల చేశారు. జననాయక్ డాక్టర్ చౌదరి సత్యనారాయణ మెమోరియల్ టోర్నమెంట్‌గా నిర్వహిస్తున్నట్టు టోర్నమెంట్ డైరెక్టర్ చౌదరి సతీష్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరు కానున్నట్టు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు వచ్చే క్రీడాకారులకు భోజనం, వసతి సదుపాయం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ పోటీలు రెండు రోజుల్లో 7 రౌండ్లు జరగనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి సనపల భీమారావు తెలిపారు. విజేతలకు రూ.52 వేల నగదు బహుమతితో పాటు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేస్తామని అన్నారు. ఈ టోర్నమెంట్‌ను చౌదరి కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌కు చీఫ్ ఆర్బిటార్‌గా విజయవాడకు చెందిన ఇంటర్నేషనల్ ఆర్బిటర్ ఫణికుమార్ వ్యవహరిస్తున్నారు. క్రీడాకారులు www.apchess.org వెబ్‌సైట్‌లో ఈనెల 10లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాలకు 9912559735 నంబరుకు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అవినాష్, బగ్గు అభినవ్, జయరాజ్, చౌదరి సత్యనారాయణ, భాస్కర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

సమగ్ర భూ సర్వేతో రైతులకు మేలు

ప్రజాశక్తి- పోలాకి

సమగ్ర భూ సర్వేతో రైతులకు మేలు చేకూరుతుందని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు అన్నారు. మండలంలోని ముబుగాం పంచాయతీ మంగళవారం జగనన్న శాశ్వత భూహక్కు-భూ రక్ష (సమగ్ర భూ సర్వే) కార్యక్రమానికి మంగళవారం ప్రారంభించారు. అనంతరం డ్రోన్ ద్వారా జరుగుతున్న సర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది చరిత్రాత్మక ప్రయత్నమని అనారు. ఎప్పుడో వందేళ్ల కిందట జరిగిన సర్వే అప్‌డేట్ కాకపోవడం వల్ల భూ రికార్డులు తప్పుల తడలకుగా మారాయని, దీనివల్ల రైతులు ఎల్లప్పుడూ సమస్యలు ఎదుర్కోవడాన్ని గమనించిన సిఎం జగన్మోహన్ రెడ్డి ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. ఇప్పటికే సమగ్ర సర్వే చాలాచోట్ల పూర్తయిందని, రైతులకు భూహక్కు పత్రాలనూ పంపిణీ చేస్తున్నారని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న ఈ సర్వే వల్ల భువివాదాలు పరిష్కారమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో ముద్దాడ బైరాగినాయుడు, కణితి కృష్ణ, రెంటికోట త్రినాథరావు, ధర్మాన లక్ష్మణదాస్, కొయ్యాన కృష్ణ పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

బోరుభద్ర ఆరోగ్య కేంద్రం తనిఖీ

సంతబొమ్మాళి: మండలంలోని బోరుభద్ర ఆరోగ్య కేంద్రాన్ని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది సేవలు మెరుగు పరుచుకోవాలని సూచించారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు. థియేటర్ అధ్వానంగా ఉందని, ఇలా ఉంటే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఎలా చేస్తారని ప్రశ్నించారు. దీనిపై సమాధానమిస్తూ... నాడు-నేడు పనులు మధ్య నిలిచిపోవడంతో థియేటర్ ఇలా ఉందని సిబ్బంది ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉందని సబ్ కలెక్టర్ దృష్టికి డాక్టర్ వనతి తీసుకెళ్లారు. సబ్ కలెక్టర్ స్పందిస్తూ ఆస్పత్రికి కావాల్సిన మౌలిక దుపాయాల వివరాలు పట్టుకొని తనకు కార్యాలయానికి రావాలని సూచించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు.

పేదల మేలు కోసమే 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి- ఆమదాలవలస

పేదల మేలు కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పురపాలక సంఘ పరిధిలోని 23వ వార్డు లక్ష్ముడుపేట సచివాలయం పరిధిలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్షలో పాల్గొని మాట్లాడారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమార్థం జగనన్న సురక్ష అనే వినూత్నమైన, విప్లవాత్మకమైన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో ఏ ధ్రువపత్రం కావాలన్నా కార్యాలయాలు, అధికారుల చుట్టూ నెలల తరబడి తిరిగేవారని గుర్తు చేశారు. అప్పుడు ఇంటికే ధ్రువపత్రాలను అందజేస్తున్నామని అన్నారు. అనంతరం పలు సేవల కోసం, పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైసిపి యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, బొడ్డేపల్లి రమేష్ కుమార్, సచివాలయాల కో-ఆర్డినేటర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న సురక్షతో ప్రజలకు మరింత మేలు చేకూరుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని పురుషోత్తపురంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డు సచివాలయం పరిధిలో జగనన్న సురక్షలో ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు సంతృప్తిస్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా నెల రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్విస్తున్నట్లు తెలిపారు. జనన, మరణ, కుల, సిసిఆర్‌సి, రేషన్ కార్డు డివిజహోన్,


ఇచ్ఛాపురం : ధ్రువపత్రాన్ని అందజేస్తున్న విజయ, రామారావు

హౌస్ హోల్డ్ డివిజన్, ఆదాయం తదితర 11 రకాల ధ్రువీకరణపత్రాలను సర్వీస్ ఛార్జ్ లేకుండా ఉచితంగా అందిస్తున్నామని అనానరు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, సీడాప్ చైర్మన్ శ్యాడి శ్యామప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల దివ్య భారతి, సుంతన, జెసిఎస్ అధ్యక్షులు సాలిన ఢిల్లీరావు, బలివాడ ప్రకాష్ పట్నాయక్, తహశీల్దార్ గురుప్రసాద్, వార్డు కౌన్సిలర్లు సగ్గు ప్రేమ్‌కుమార్, చాట్ల పుష్ప పాల్గొన్నారు.

లావేరు : ప్రజలు సౌకర్యం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కోరారు. మండలంలోని కొత్తకోట గ్రామ సచివాలయం ఆవరణలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అర్హులకు వివిధ రకాల ధ్రువపత్రాలను అందజేశారు.

కవిటి: జగనన్న సురక్షలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండలంలోని జగతిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, పిఎసిఎస్ అధ్యక్షుడు దేవరాజు సాహు, ఎఎంసి వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య, సర్పంచ్ పూడి ప్రసాదరావు, వైస్ ఎంపిపి పూడి నేతాజీ, పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్, ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి, డిటి రామచంద్రరావు పాల్గొన్నారు.

నందిగాం : గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. మండలంలోని హర్షబాడలో సర్పంచ్ మలియా కృష్ణారావు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, ఎంపిడిఒ కె.శివప్రసాద్, డిటి భాగ్యలక్ష్మి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితులు చిన్న జోగారావు యాదవ్ పాల్గొన్నారు.

జలుమూరు : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పోలాకి జెడ్‌పిటిసి ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. మండలంలోని పెద్దదూగాం, కరవంజ గ్రామ సచివాలయ ప్రాంగణంలో నిర్వహించిన జగనన్న సురక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి వాన గోపి, పెద్దదూగాం, కరవంజ సర్పంచ్‌లు తర్ర మాధవి, భాస్కరరావు, ఎంపిడిఒ ఎల్.వి.అప్పారావు, డిటి పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

పలాస: మండలంలోని మాకన్నపల్లిలో నిర్వహించిన జగన్న సురక్షలో 740 మందికి ఎంపిపి ఉంగ ప్రవీణ ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాకన్నపల్లి సర్పంచ్ సైని దేసయ్య, నీలావతి సర్పంచ్ ప్రతినిధి వైసిపి మండల ప్రధాన కార్యదర్శి సొర్ర తిరుపతిరావు, పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, అగ్రికల్చర్ అడ్వైయిర్ బోర్డు కమిటీ చైర్మన్ గొర్ల వేణు. ఎంపిడిఒ రమేష్‌నాయుడు, డిటి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మండలంలోని జాడుపల్లిలో డిఎల్‌డిఒ అలివేలు మంగమ్మ 264 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువపత్రాలను అందజేశారు. సమావేశంలో ఎంపిడిఒ పి.చంద్రకుమారి, తహశీల్దార్ పి.సరోజని, సర్పంచ్ జనపరెడ్డి గాయత్రి, జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, ఎంపిపి ప్రతినిధి బి.ఉదయకుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు బాలరాజు, ఎఒ దానకర్ణుడు, ఎంఇఒ ఎస్.దేవేందరరావు పాల్గొన్నారు.


ఆమదాలవలస : ధ్రువపత్రాన్ని అందజేస్తున్న స్పీకర్ సీతారాం

కోటబొమ్మాళి: మండలంలోని చిట్టేవలస సచివాలయం వద్ద ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావు, ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్, తహశీల్దార్ జామి ఈశ్వరమ్మలు జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మంద లోకనాథం, రోజా, సర్పంచ్ వెంకటరమణమూర్తి పాల్గొన్నారు.

పలాస : పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని పద్మనాభపురం, మొగిలిపాడు ప్రాంతాల్లో నిర్వహించిన జగనన్న సురక్షలో చైర్మన్ బల్ల గిరిబాబు, మండల ప్రత్యేక అధికారి వాతనపల్లి చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, కమిషనర్ నాగేంద్ర కుమార్, మున్సిపల్ డిఇ హరి, ఎఇ అవినాష్ పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : మండలంలోని బాతుపురంలో నిర్వహించిన జగనన్న సురక్షలో ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, తహశీల్దార్ బి.అప్పలస్వామి 175 మందికి ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి తమ్మినాన శాంతారావు, సర్పంచ్ బి.సృజన, ఇఒపిఆర్‌డి తిరుమలరావు పాల్గొన్నారు.

బూర్జ : మండలంలోని పాలవలస పంచాయతీలో నిర్వహించిన జనగన్న సురక్షలో ఎంపిపి కర్నేన దీప, టిడ్కో రాష్ట్ర డైరెక్టర్ కె.గోవిందరావు, జెడ్‌పిటిసి బి.రామారావు, డిసిసిబి డైరెక్టర్ బలరాంనాయుడు, అప్పలస్వామినాయుడు, తహశీల్దార్ రామణారావు, ఎంపిడిఒ రవీంద్రబాబు, సర్పంచ్ పాల్గొన్నారు.

స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి

ప్రజాశక్తి- రణస్థలం

పైడిభీమవరం అరబిందో పరిశ్రమలో నియోజకవర్గంలోని నిరుద్యోగ యువకులకు 75 శాతం అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సూచించారు. అరబిందో పరిశ్రమల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని అర్హతలు కలిగి ఉన్న స్థానిక నిరుద్యోగులకు పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో నిరుద్యోగ సమస్య ప్రధానంగా ఉందని, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిరుద్యోగ సమస్యను తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. నియోజకవర్గంలో అధికంగా


కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

కంపెనీలు ఉండి ఉద్యోగాలు కల్పించడంలో వెనుకడుగు వేస్తున్నారని నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

సిఎం తెలిపినట్లు కొత్తగా ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి లంకలపల్లి ప్రసాద్, వైసిపి నాయకులు అల్లంపల్లి సతీష్, అరబిందో కంపెనీ ప్రతినిధి గోపాలకృష్ణారెడ్డి, రెడ్డీస్ కంపెనీ ప్రతినిధి దీపక్, ఎఎల్ కంపెనీ ప్రతినిదులు నగేష్, కృష్ణమోహన్, అపర్ణ కన్స్ట్రక్షన్స్ ప్రతినిధులు గణపతి, నాయుడు, సరాక కంపెనీ ప్రతినిధి బ్రమ్మారెడ్డి పాల్గొన్నారు.

యువత భవిష్యత్‌కు టిడిపి అండ

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

ప్రజాశక్తి- మందస

యువత భవిష్యత్‌కు టిడిపి అండగా ఉంటుందని, రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష పిలుపునిచ్చారు. మండలంలోని బెల్లుపట్టియాలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యాన మంగళవారం భవిష్యత్‌కు భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయని, మళ్లీ రాష్ట్రం బాగుపడాలన్నా, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్నా చంద్రబాబు నాయుడు లాంటి సమర్థుడైన నాయకుడిని ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహానాడు వేదికగా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను


భవిష్యత్‌కు భరోసాలో పాల్గొన్న గౌతు శిరీష

ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు భావన దుర్యోధన, రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య, సిర్ల కృష్ణ, ముడిమించి నవీన్ కుమార్, తలగాన రాజశేఖర్, పులారి వీరాస్వామి, దువ్వు జగన్నాయకులు, కర్రీ అర్జున, మద్దిల నవీన్ కుమార్, తమిరి భాస్కరరావు, దేబాసిస్ పండా పాల్గొన్నారు.


ఎచ్చెర్ల : సన్మానిస్తున్న హేమమాలిని

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

మండలంలోని కుప్పిలి ప్రాథమిక పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు గ్రామస్తులు, తోటి ఉపాధ్యాయులు మంగళవారం సన్మానించారు. పదేళ్లుగా కుప్పిలిలో పనిచేసి తన అమూల్యమైన సేవలు అందించి ఇటీవల కొయ్యవానిపేటకు వెళ్లిన బమ్మిడి పూర్ణిమ, 98 డిఎస్‌సి ఎంటిఎస్ ఉపాధ్యాయులు జి.నారాయణరావును ఎపి మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ హేమమాలిని దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ పద్మావతి, మాజీ ఎంపిప ఇజనార్ధనరెడ్డి, సర్పంచ్ ప్రతినిధి వెంకటప్పారావు, అరుణ, ప్రధానోపాధ్యాయులు అప్పలనాయుడు పాల్గొన్నారు.

పలాస : మండలంలోని బ్రాహ్మణతర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు హెచ్.వాసంతి, ఎస్.భీమశంకర్, కె.రాజేశ్వరి, టి.రామన్నాయుడు, ఎం.మోహనరావులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వైకుంఠరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం మున్సిపాలిటీకి చెందిన పురుషోత్తపురం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని జిల్లా అధికార యంత్రాంగం చొరవ తీసుకుని ఉపాధ్యాయులను భర్తీ చేయాలని జనసేన పార్టీ ఇన్‌ఛార్జి దాసరి రాజు డిమాండ్ చేశారు. కొంత మంది విద్యార్థుల తల్లితండ్రులు అభ్యర్థన మేరకు మంగళవారం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ 625 మంది విద్యార్థులు చదువుతున్నారని, అందులో పదో తరగతి విద్యార్థులు 120 మంది ఉన్నారని అన్నారు. వీరందరికీ కేవలం ఏడుగురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని అన్నారు. 24 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా... కేవలం ఏడుగురు మాత్రమే ఉన్నారని అన్నారు. ఈయన వెంట రోకళ్ల భాస్కరరావు, పురుషోత్తపురం తదితరులు ఉన్నారు.

క్రైమ్ కార్నర్

అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

మండలంలోని ముఖలింగాపురం పంచాయతీ చిరుతునాపల్లిలోని పంట పొలాల్లో మంగళవారం టెక్కలికి చెందిన యువకుడు అనుమానాస్పదస్థితితో మృతి చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. టెక్కలి కంద్రవీధికి చెందిన నాగుల ధర్మ (32) తన స్నేహితులతో కలిసి కొల్లివలసలోని చెరువులో ఆది, సోమవారాల్లో చేపలు పట్టారు. వాటిని సమీప గ్రామాల్లో విక్రయించే క్రమంలో ధర్మ సోమవారం సాయంత్రం నుంచి కనిపించకుండాపోయాడు. మంగళవారం అటుగా వెళ్లిన గ్రామస్తులకు మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి తల్లి, సోదరుడు ఉన్నారు. మృతుని సోదరుడు సుదర్శన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎల్.రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని...

పొందూరు : పొందూరు-జి.సిగడాం రైల్వేస్టేషన్ల మధ్యన వాండ్రంగి రైల్వే గేటు సమీపంలో రైలు కింద పడి పొందూరు పట్టణంలోని గాంధీనగర్ వీధికి చెందిన కె.బ్రహ్మాజీ (25) మృతి చెందారు. జిఆర్‌పి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు... ఉదయానే కాలకృత్యాలు తీర్చేకునేందుకు రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


రోడ్డు ప్రమాదంలో...

మెళియాపుట్టి : మండలంలో గొప్పిలి సమీపంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు. పలాస నుంచి వస్తున్న కారు బైక్‌ను ఢీకొనడంతో కిషోర్ చంద్ర బెహరా అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు ఒడిశా బెటారసింగి ఓటర్ గుర్తింపుగా ఉన్నట్లు ఎస్ఐటి రాజేష్ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

టెక్కలి రూరల్ : మండలంలోని బొప్పాయిపురం పంచాయతీ చల్లపేటకు చెందిన మక్క అప్పన్న (40) మంగళవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ శివారులోని చెట్టుకు పంచెతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తులు చూసి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మృతునికి భార్య రాజేశ్వరి, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎస్ఐ ఎల్.రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సీనియర్ న్యాయవాది మృతి


మోహనరావు (ఫైల్)

శ్రీకాకుళం లీగల్ : సీనియర్ న్యాయవాది తర్లాడ మోహనరావు మంగళవారం మృతి చెందారు. అనారోగ్య కారణంగా హైదరాబాద్‌లోని కొద్ది రోజుల పాటు ఉన్నారు. ఈయన శ్రీకాకుళం బార్ అసోసియేషన్‌లో సీనియర్ న్యాయవాదిగా పనిచేస్తూ... మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించు కున్నారు. ఆయన సివిల్ కేసుల్లో మంచి న్యాయవాదిగా పేరుపొందారు. ఈయన గతంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కూడా పనిచేశారు. ఆ తర్వాత వృత్తిలో మంచి పేరు సంపాదించుకున్నారు. ఆయన కుమారుడు సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్నారు. ఆయన మృతిపై శ్రీకాకుళం బార్ అసోసియేషన్ న్యాయవాదులు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు.

చంద్రబాబు హామీలు బూటకం

ఆమదాలవలస : సిఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందజేస్తుంటే... మొదటి మూడేళ్ల మన రాష్ట్రం శ్రీలంక అవుతుందని మాజీ సిఎం చంద్రబాబు గగ్గోలు పెట్టారని, ఇప్పుడు జగనన్న ఇచ్చిన సంక్షేమ పథకాలు కొనసాగిస్తానని సిగ్గు ఎగ్గు లేకుండా ప్రజలను నమ్మబలుకుతున్నారని వైసిపి ప్రచార విభాగం జోనల్ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్ ఎద్దేవా చేశారు. పట్టణంలోని జగనన్న ప్రజాసేవ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు మోసపు మాటలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈశ్వరరావు, బి.శ్రీనివాసరావు, డి.దుర్గారావు పాల్గొన్నారు.

పోరాటాల స్ఫూర్తి 'అల్లూరి'


రణస్థలం : చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నిస్తేజంగా ఉన్న ఆలోచనల్లో పోరాట స్ఫూర్తి నింపిన యోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని విగ్రహ దాత జామి భీమశంకరరావు, హరీష్, సృజన అన్నారు. నగరంలోని గాంధీ మందిరంలో సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సెట్‌శ్రీ సిఇఒ ప్రసాదరావు, మెప్మా పీడీ కిరణ్ కుమార్, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటర్ నటుకుల మోహన్, బాడాన దేవభూషనరావు, ఇంటాక్ పూర్వ కన్వీనర్ రాధాప్రసాద్ పాల్గొన్నారు. అలాగే గ్రంథాలయంలో గ్రంథాలయ కార్యదర్శి బి.కుమార్‌రాజు, డిప్యూటీ లైబ్రేరియన్ వి.వి.జి.ఎస్.శంకరరావు, లైబ్రేరియన్ ఎస్.వి.రమణమూర్తి, రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకులో చైర్మన్ పి.జగన్మోహనరావు అల్లూరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

కోటబొమ్మాళి : టిడిపి కార్యాలయంలో సీతారామరాజు చిత్రపటానికి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు పాల్గొన్నారు.

రణస్థలం అల్లూరి స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని పైడిభీమవరం సిఐటియు కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలర్పించిన మహోన్నత విప్లవకారుడు అల్లూరి అని అన్నారు. మన్యంలో నిర్వహించిన పోరాటం ఎంతో గొప్పదని కొనియాడారు. సావర్కర్ లా బ్రిటీష్ వారిని క్షమాభిక్ష కోరలేదని వీరోచితంగా పోరాడి ప్రాణత్యాగం చేశారని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయుకులు బి.ఆదినారాయణ, పి.బంగారు నాయుడు, పి.రామకృష్ణ, వర్మరాజు, సురేష్ పాల్గొన్నారు.

కొత్తూరు : అల్లూరి సీతారామరాజు జయంతి, స్వామి వివేకానంద 121 వర్ధంతి, పింగళి వెంకయ్య 60 వర్ధంతిలు సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం పాతపట్నం రామరాజు ఛారిటబుల్ ట్రస్టు తరుపున ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మంతిన పవిత్ర ఎంపిటిసిలో 964, శృతిమయ పాడి 962, పి.మణికుమారి 787, హెచ్ఇసిలో బి.కావ్య 834 మార్కులు సాధించారు. అలాగే ఇంటర్ ప్రథమ టాపర్‌గా నిలిచిన లోతుగెడ్డ హేమనిలకు ప్రిన్సిపాల్ బండారు రవికుమార్ విద్యా పురస్కాలను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు కె.ప్రకాష్, వి.శంకర్‌రావు, ఎస్.మహేష్, కోడూరు గోవిందరావు, రామరాజు, వై.గోపాల్‌దాస్‌నాయుడు పాల్గొన్నారు.

ఆమదాలవలస : తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎస్.గణపతి, ఎన్నికల డిటి మురళీధర్ నాయక్, భూసేకరణ డిటి బాడన శ్రీనివాసరావు, విఆర్‌ఒల సంఘం అధ్యక్షులు నారాయణ మూర్తి అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

టెక్కలి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబూరు గోవిందమ్మ, టిడిపి కార్యాలయంలో ఎస్‌సి సెల్ విబాగం జిల్లా అధ్యక్షులు మట్టపురుషొత్తం, కోటబొమ్మాళి మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు, పేడాడ విద్యా సంస్థలో కళాశాల చైర్మన్ పేడాడ పరమేశ్వరరావు, డైరెక్టర్ పేడాడ చంద్రశేఖర్ సీతారామరాజు చిత్రపటాలకు పూలమాలలు వేశారు.

కొత్తూరు : మండలంలోని కారిగూడ పంచాయితీ దిగువదొండమనుగూడలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు అల్లూరి చిత్రపటానికి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు నిమ్మక అప్పన్న, సవర సురేష్‌లు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల కోసం సీతారామరాజు ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. బ్రిటిష్ వారితో పోరాడి తన ప్రాణాలు సైతం అర్పించారని అన్నారు. కార్యక్రమంలో సవర మోహన, ఆది, రవి కుమార్, దుర్గారావు, జగ్గారావు, నూకరాజు, కాంతారావులు పాల్గొన్నారు.

నందిగాం : మండలంలోని పెద్దతామరపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వనతి, ఉపాధ్యాయులు కె.గున్నయ్య, బాలక శంకరరావు, కుమారి, తిరుపతిరావు సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాల్లర్పించారు.

పలాస : మండలంలోని మామిడిపల్లిలో విప్లవ జ్యోతి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు మాట్లాడుతూ సహజ వనరుల రక్షించుకోవడానికి అల్లూరి లాంటి విప్లవ వీరుల స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి, భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు


ఇచ్ఛాపురం : విగ్రహానికి పూలమాలలు వేస్తున్న తులసీదాసురెడ్డి


కొత్తూరు : చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న గిరిజనులు


కోటబొమ్మాళి : చిత్రపటానికి పూలమాల వేస్తున్న అచ్చెన్నాయుడు

చేశారు. ముందుగా సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. కార్యక్రమంలో రమేష్ మాస్టారు, నారం కృష్ణారావు, రామారావు, జిల్లా అధ్యక్షులు, పిఒడబ్ల్యు బతకల ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

లావేరు : మండలంలోని అదపాక ఉన్నత పాఠశాలలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి హెచ్‌ఎం శ్రీనివాసరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి గొంటి గిరిధర్ తదితరులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అలాగే అదే పాఠశాలలో మేడం మేరీ క్యూరీ చిత్రపటానికి ఉదయకుమార్, మురళి, ఎం.వి.కామేశ్వరరావు, లక్ష్మణరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

లావేరు శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఇందులో భాగంగా సీతారామరాజు జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బి.సురేష్ ప్రథమ, ఎస్.స్వాతి ద్వితీయ, ఆర్.రాజేష్ తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి గ్రంథాలయం తరుపున బహుమతను అందజేశారు. కార్యక్రమంలో లిటిల్ స్కూల్ కరస్పాండెంట్ బి.నీలమ, గ్రంథాలయ సహాయకులు ఎ.గడ్డియ్య పాల్గొన్నారు.

ఎచ్చెర్ల : మండలంలోని ధర్మవరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక ఎల్ఐసి ఉద్యోగి టేకి ఆచారి అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం పదో తరగతి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం హరికృష్ణ, లైబ్రేరియన్ చంద్రశేఖర్, యువజన నాయకులు రుప్ప రమేష్, బగ్గు జగదీష్, కొండేటి ప్రకాష్, సాధు రాజు, ధర్మవరపు శంకర్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : పట్టణంలోని యు కాంప్లెక్స్‌లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి స్వర్ణభారతి విద్యా సంస్థల చైర్మన్ చాట్ల తులసీదాసురెడ్డి, పతంజలి యోగా గురువు సంజీవరెడ్డి, అలాగే స్వర్ణభారతి విద్యా సంస్థలో చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ గౌరీశంకర్‌రెడ్డి, కో-ఆర్డినేటర్ నీలమరెడ్డి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.


వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

మండల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- కంచిలి
మండల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. మండలంలోని పెద్దశ్రీరాంపురంలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సోంపేట రైల్వేస్టేషన్‌కు సమీపంలోని రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కంచిలి మాజీ సర్పంచ్ కేశవరావు కోరారు. ఈ సందర్భంగా ఎంపీని కలిసి వినతిపత్రం అందజేశారు. కంచిలితోపాటు పురుషోత్తపురం, ఎస్.ఆర్.సి.పురం, గొల్లకంచిలి, బోగాబెణి 15 గ్రామాల ప్రజలకు ఈ రైల్వే గేట్ ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. అండర్ పాస్ నిర్మిస్తే ప్రజల ఇబ్బందులు తొలగుతాయని అన్నారు. దీనిపై ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి మాదిన రామారావు, మద్దిల ఆనంద్, టి.శోభన్, పి.చినబాబు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కృష్ణచైతన్య

జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పోలాకి
రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన ఈ నెల 8న జలుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను జెడ్‌పిటిసి ధర్మాన కృష్ణచైతన్య తమ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాలో 11 బహుళజాతి ప్రయివేట్ సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని అన్నారు. ఈ సదావకాశాన్ని పదో తరగతి నుంచి పిజి వరకు ఏదైనా విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 6301045132, 6301275511 సెల్ నంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎపిఎస్ఎస్‌డిసి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.బి.సాయిశ్రీనివాస్, జలుమూరు ఎంపిపి వాన గోపి, నరసన్నపేట ఎంపిపి ఆరంగి మురళి, మండల జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్ పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యంతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి- ఎచ్చెర్ల
మండలంలోని జరజాం పంచాయతీ గొలువిలానిపేటలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మంగళవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ లక్ష్మణరావు మాట్లాడుతూ రైతులకు సేద్య పద్ధతులను వివరిస్తూ రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగులో ప్రకృతి సేద్య పద్ధతులను ఆచరిస్తూ పెట్టుబడులు తగ్గించుకోవాలని సూచించారు. దీనివల్ల దిగుబడులను పెంచుకునేందుకు మెళకువలు నేర్పించారు. ప్రతి రైతూ ఎరువులు, పురుగు మందులు వినియోగించకుండా కేవలం ప్రకృతి సేద్యం ద్వారా పంటలను పండిస్తూ మంచి ఫలితాలను పొందవచ్చన్నారు. ప్రకృతి సేద్యం చేస్తున్న రైతులను ఒక కాంపాక్ట్ బ్లాకుగా గుర్తించి వాటిలో పూర్తిగా వరి పండిస్తే రాజీలేని సూత్రాలు పాటించేలా సిబ్బంది రైతులను క్షేత్రస్థాయిలో సహకరిస్తారన్నారు. ప్రకృతి సేద్య విధానాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు రామకృష్ణ, గొలివి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.


సౌండ్ సిస్టమ్‌ను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

పాఠశాలకు సౌండ్ సిస్టమ్ వితరణ

ప్రజాశక్తి- నందిగాం
నందిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల అసెంబ్లీ హాలకు అవసరమైన సౌండ్ సిస్టంను ప్రధానోపాధ్యాయులు హరిబాబుకు మంగళవారం అందజేశారు. ఇదే పాఠశాలలో 1985-90లో మధ్యలో చదువుకున్న పూర్వ విద్యార్థులు, ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, ఫాల్గుణరావు, శీరపు కంటయ్య, మల్ల రామకృష్ణ, బలిదే సంపదరావులు రూ.15 వేలు విలువ చేసే సౌండ్ బాక్స్ సిస్టంను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మందుల పంపిణీ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్
వికాస తరంగిణి మహిళా విభాగం శ్రీకాకుళం చాప్టర్ ఆధ్వర్యాన ఆరోగ్య వికాస్ పేరుతో రెడ్‌క్రాస్ కుట్టు శిక్షణా కేంద్రంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు ప్రారంభించారు. మహిళలకు 30 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు గల మహిళలకు అనేక రకాలైన వ్యాధులు సంక్రమిస్తున్నాయని, అందువల్ల సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని తగిన వైద్య సాయాన్ని పొందాలని ఆయన సూచించారు. అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమానికి వికాస తరంగిణి ప్రతినిధులు ఎం. ఉషశ్రీ, ఎస్.శకుంతల, ఎం.సత్య శ్యామల, రెడ్‌క్రాస్ ప్రతినిధులు కె.సత్యనారాయణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం


శ్రీకాకుళం అర్బన్ : రక్తదానం చేస్తున్న మహిళలు


నౌపడ : రక్తదానం చేస్తున్న యువకుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్
రక్తదానంతో ఇంకొకరికి ప్రాణాన్ని దానం చేసినట్లేనని జిల్లా అదనపు ఎస్‌పి టి.పి.విఠలేశ్వర్ అన్నారు. లయన్స్ క్లబ్ బ్లడ్ బ్యాంకులో అధ్యక్షులు పొన్నాడ రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ మేరకు 15 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో నటుకులు మోహన్, బాడాన దేవభూషణ్‌రావు, రాంగోపాల్ పాల్గొన్నారు.
నౌపడ: ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని డిప్యూటీ డిఎంహెచ్‌ఒ లక్ష్మీతులసి అన్నారు. సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిమ్స్ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యాన మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముందుగా సర్పంచ్ పి.ఖుందాదేవి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో యువకులు పాల్గొని రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో రక్తం కావాల్సిన వారికి అందజేస్తామని రిమ్స్ బ్లడ్ బ్యాంకు డాక్టర్ భరద్వాజ్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పిహెచ్‌సి డాక్టర్లు పరిమళ, నందిని, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

కల్వర్టు కూల్చివేతపై కోర్టును ఆశ్రయిస్తా

టిడిపి పట్టణ అధ్యక్షులు నాగరాజు


మాట్లాడుతున్న నాగరాజు

ప్రజాశక్తి- పలాస
రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తనపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, రైతుల పేర్లతో చేశారనే నెపంతో తాను సొంతంగా నిర్మించిన కల్వర్టును కూలగొట్టి అధికార దర్పాన్ని చాటుకున్నారని టిడిపి పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బడ్డ నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నబడాం రైతులతో కలిసి మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 2014లో ఎకరా 72 సెంట్లు సేకరించి 80 వేలు నాలా పన్ను కట్టి ప్లాట్లుగా విభజించామని అన్నారు. ప్రస్తుతం తనను విమర్శిస్తున్న వైసిపి నాయకులు గతంలో టిడిపి నాయకులు బడగల బల్లయ్య కూడా వ్యాపారంలో భాగస్వామ్యంగా ఉన్నారని గుర్తు చేశారు.
కేవలం వ్యక్తిగత కక్షతో మంత్రి తనపై ఆరోపణలు చేస్తూ కల్వర్టు కూల్చడం భావ్యం కాదన్నారు. రైతులు ఆరోపిస్తున్నట్లు అది వంశధార కాలువ కాదని, మురుగునీరు వెళ్లడానికి మాత్రమే ఉపయోగపడుతుందని అన్నారు. దిగువ ఉన్న ఒక్క సాగు రైతు కూడా దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని, కానీ, వైసిపి నాయకులు సమావేశాలు ఏర్పాటు చేసి అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. విమర్శించే నాయకులకు ఈ ప్రాంతంలో ఒక్క సెంటు భూమి లేదని స్పష్టం చేశారు. రైతుల నుంచి లిఖితపూర్వకంగా వివరాలు తీసుకుని కల్వర్టు కూల్చివేత వ్యవహారంపై కోర్టును ఆశ్రయిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో షణ్ముఖరావు, చిన్నారావు, సురేష్‌కుమార్, వైకుంఠరావు, మల్లేశం, వెంకటేష్, చంద్రమౌళి, జగన్, రవి పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం


హిరమండలం : ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

ప్రజాశక్తి- కవిటి
మండలంలోని వరకకు చెందిన కిడ్నీ బాధితుడు మజ్జి శ్యామ్‌కు స్థానిక అన్నవరం హెల్పింగ్ హాండ్స్ అండగా నిలిచింది. నిరుపేద కుటుంబానికి చెందిన మజ్జి శ్యామ్‌తో పాటు అతని భార్య కూడా కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. కానీ, ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి పింఛను అందజేయకపోవడంతో వీరి పరిస్థితి దయనీయంగా మారింది. విషయం తెలుసుకున్న అన్నవరం హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మంగళవారం గ్రామానికి చేరుకుని తక్షణ సాయంగా రూ.3 వేలు అందించారు. అనంతరం వీరు మాట్లాడుతూ దయనీయ పరిస్థితుల్లో ఉన్న మజ్జి శ్యామ్ కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో గోపి బిసాయి, మజ్జి సిద్దు, లలిత బిసాయి, సునీత రౌలో, రాజేష్ మజ్జి, ప్రవీణ్ మజ్జి పాల్గొన్నారు.
హిరమండలం : హిరమండలం మండలం అక్కరాపల్లికి చెందిన సవిరిగాపు భవాని, తిరుపతిరావు దంపతుల 14 నెలల చిన్నారి విహన్ గుండె జబ్బుతో బాధపడుతుంది. వైద్యులు ఆపరేషన్ చేయాలని సూచించారు. ఆర్థిక స్తోమత లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో భగత్ సింగ్ ట్రస్టును ఆశ్రయించారు. వైద్య ఖర్చుల నిమిత్తం చిన్నారి దంపతులకు రూ.75 వేలు నగదును మంగళవారం అందజేశారు. అలాగే గులుమూరుకు చెందిన గొర్లె సింహచలం, పద్మావతి దంపతుల కుమారుడు జగదీశ్వరరావు వెన్నుపూస విరిగిపోయింది. ఆయన తల్లిదండ్రులు భగత్‌సింగ్ ట్రస్టును సంప్రదించగా... రూ.25 వేలు నగదు సభ్యులు అందజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలం సింగిడికి చెందిన గణేష్‌నాయక్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. వైద్య ఖర్చులకు రూ.పది వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో లోకేష్, ఉపేంద్ర, పోలినాయుడు పాల్గొన్నారు.
టెక్కలి రూరల్ : టెక్కలి ఎన్‌టిఆర్ కాలనీకి చెందిన సంతోష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో వైద్య ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న సమరసత సేవా ఫౌండేషన్ సంతోష్ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రాంప్రసాద్, లవకుమార్, అప్పలస్వామి, యుగంధర్ పాల్గొన్నారు.
శ్రీకాకుళం అర్బన్ : టెక్కలి డివిజన్ కేంద్రంలో నివాస ముంటున్న కోరాడ కృష్ణమూర్తి, సంధ్య దంపతులకు ఆరు రోజుల కుమారుడు ప్రేగులు గుండెకు అడ్డుపడి జన్మించింది. ఈ చిన్నారికి ఎడమ వైపు ఉండాల్సిన గుండె, కుడి వైపు చప్పడు వినిపించడంతో శస్త్రచికిత్స అవసరమని వైద్యులు విశాఖకు పంపించారు. అక్కడ శస్త్ర చికిత్స పూర్తి చేసిన తర్వాత తిరిగి నగరంలోని కిమ్స్‌కు పంపించి వైద్యం అందిస్తున్నారు. చిల్లర వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న కృష్ణమూర్తి కుటుంబానికి ఈ శస్త్ర చికిత్స భారం కావడంతో రూ.3 లక్షలు అప్పు చేసి ఆస్పత్రికి తెల్లించారు. విషయం తెలుసుకున్న నరసన్నపేట కళింగ వైశ్య సేవా సంఘం సభ్యులు రూ.1.52 లక్షల మేర కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి సాయంగా అందించారు. కార్యక్రమంలో కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, శ్రీకాకుళం టూటౌన్ ఎస్ఐ లక్ష్మణమూర్తి, నరసన్నపేట సంఘ పెద్దలు తంగుడు జోగారావు, పున్న వెంకటేశ్వరరావు, రంగనాథ్, బోయిన బాలకృష్ణ, మునేటి సుధాకర్, సిక్కోలు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి పాడుకు చరణ్, రాజు యాదవ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వెంకట రామారావు

తెలగలకు చట్టసభల్లో చోటు కల్పించాలి

లావేరు : తెలగలకు రానున్న ఎన్నికల్లో చట్టసభల్లో చోటు కల్పించి రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇవ్వాలని, లేకుంటే ఎమ్మెల్యేలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తమ సత్తా ఏమిటో చూపిస్తామని ఉత్తరాంధ్ర తెలగ సంక్షేమ సంఘం నాయకులు వెంకట రామారావు హెచ్చరించారు. లావేరులోని వంగవీటి మోహనరంగా 76వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం రాత్రి బహిరంగసభ నిర్వహించారు. ముందుగా మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభకు చేరుకున్నారు. కార్యక్రమంలో రొక్కం సూర్యప్రకాష్, రొక్కం బాలకృష్ణ, పైడి శ్రీనివాసరావు, యినపకుర్తి తోటయ్యదొర, టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్, జి.సిగడాం జెడ్‌పిటిసి కాయల రమణ, లంకలపల్లి గోపి, అప్పుడుదొర, ప్రసాద్ పాల్గొన్నారు.
బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా అని టిడిపి నాయకులు లంకలపల్లి జగన్నధార అన్నారు. మోహనరంగా 76వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఇనపకుర్తి భాస్కరరావు, లంకలపల్లి జగదీష్, మాకన కృష్ణ, రౌతు శ్రీరామ్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు పరిశీలన

పలాస: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను మంగళవారం మున్సిపల్ డిఇ బల్ల హరి పరిశీలించారు. పనులు చేసే సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఇష్టానుసారంగా రోడ్డు విస్తరణ పనులను చేపడితే బిల్లులు చెల్లించడం కుదరదని కాంట్రాక్టరుకు హెచ్చరించారు. నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టాలన్నారు. విస్తరణ పనుల్లో భాగంగా కాలువ లింకులు కలపకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో లింకులు పనులు చేపడుతున్నామన్నారు. ఆగస్టు నెలాఖరు నాటికి విస్తరణ పనులు పూర్తి చేస్తామన్నారు. ఆయనతో పాటు మున్సిపల్ ఎఇ అవినాష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ ఉన్నారు.


తవిటినాయుడుని సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

గురువులకు సత్కారం

ప్రజాశక్తి- శ్రీకాకుళం
శ్రీకాకుళం నగరం విశాఖ బి కాలనీలోని సాయిబాబా మందిరంలో మంగళవారం గురుపౌర్ణమి సందర్భంగా పలువురు గురువులను ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో సీనియర్ లెక్చరర్‌గా పనిచేసిన ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన కూన తవిటినాయుడు, పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో జూనియర్ లెక్చరర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన మెట్ట అన్నాజీబట్లును మందిరం కమిటీ నిర్వాహకులు సన్మానం చేశారు. కమిటీ చైర్మన్ డాక్టర్ కమల విలేఖర్, సంపతిరావు సత్యనారాయణరాజు, శంకరరావు తదితరుల ఆధ్వర్యాన నిర్వహించారు.

'అన్నా క్యాంటీన్'కు వితరణ

కోటబొమ్మాళి: మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయ ఆవరణలో పేదల కోసం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌కు మండలంలోని హరిశ్చంద్రపురం గ్రామ మాజీ ఎంపిటిసి హనుమంతు అప్పలరాజు, వింజాంపాడుకు చెందిన టిడిపి నాయకుడు హనుమంతు శేషగిరిలు విరాళ అందజేశారు. ఈ మేరకు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడును మంగళవారం కలిసి రూ.7 వేలు నగదు అందజేశారు. ఈ మొత్తాన్ని అన్న క్యాంటీన్‌కు స్టీల్ ప్లేట్లు కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, నాయకులు వెలమల కామేశ్వరరావు, కోరాడ పెద్దగోవింద, బోయిన ఋత్విక్, లాడి శ్రీనివాస్, కోరాడ గోవిందరావు, సాసుమంతు ఆనందరావు పాల్గొన్నారు.

187 పశువులకు టీకాలు

కోటబొమ్మాళి: మండలంలోని కురుడు రైతు భరోసా కేంద్రం పరిధిలో పాకివలస, పొన్నానపేట, వీరరాఘవపురం తదితర గ్రామాల పరిధిలోని 187 పశువులకు మంగళవారం గొంతు, జబ్బవాపు నివారణ టీకాలు వేశామని పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కావడంతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ వ్యాధి నివారణ టీకాలు వేశామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పశుసంవర్ధక సహాయకులు ఆనందరావు, నారాయణరావు పాల్గొన్నారు.

మురుగు నీళ్లే మాకు దిక్కా?

వంజంగిపేటలో స్పీకర్‌ను ప్రశ్నించిన మహిళ


స్పీకర్‌తో మాట్లాడుతున్న ధనలక్ష్మి

ప్రజాశక్తి- ఆమదాలవలస
మురుగు కాలువ నీళ్లే మాకు కొన్నేళ్లుగా దిక్కయ్యాయని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను వీరపట్టపు ధనలక్ష్మి ప్రశ్నించింది. మండలంలోని వంజంగిపేట, సువ్వారిపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా వంజంగిపేటలో జలజీవన్ మిషన్ పథకం కింద రూ.1.81 కోట్లతో ఇంటింటికీ తాగునీటి కుళాయి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, జెడ్‌పిటిసి బెండి గోవిందరావు, ఎంపిపి ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైద్యాధికారి ఎం.బాలచందర్, విద్యుత్ శాఖ ఎఇ రవికుమార్, ఎపిఎం పైడి కూర్మారావు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాం


మాట్లాడుతున్న సర్పంచ్ సుజాత

ప్రజాశక్తి- టెక్కలి రూరల్
టెక్కలి పంచాయతీ ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ గొండేలి సుజాత పిలుపునిచ్చారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి బి.రామారావు అధ్యక్షతన మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్‌ని పూర్తిగా నిషేధించడానికి చర్యలు చేపడుతున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామంలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి గ్రామసభలు దోహదపడతాయని అన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. పంచాయతీ అభివృద్ధికి ప్రజా సహకారం అవసరం అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి పీత హేమలత, వార్డు సభ్యులు బమ్మిడి గురునాయుడు, దాడి ధర్మారావు, పీత రమణ, వైశ్యరాజు అశోక్, ఎంపిటిసి ప్రతినిధి యర్ర అనంతయ్య, దవళ కుశుడు పాల్గొన్నారు.

'నాడు-నేడు' పనులు పరిశీలన


హెచ్‌ఎంతో మాట్లాడుతున్న ఎంఇఒ-2 చిన్నారావు

ప్రజాశక్తి- నందిగాం
మండలంలోని లఖిదాసుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న నాడు-నేడు పనులను ఎంఇఒ-2 అన్నుపురం చిన్నారావు మంగళవారం పరిశీలించారు. ఇప్పటి వరకు పూర్తయిన పనులు ఏ మేరకు చేపడుతున్నారన్న వివరాలను ప్రధానోపాధ్యాయులు చిలుకు కృష్ణారావును అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి భవనాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నాడు-నేడు పనుల్లో భాగంగా ఇప్పటివరకు వచ్చిన వినియోగ వస్తువులు, ఇంకా రావాల్సిన పరికరాలను త్వరితగతిన మంజూరు చేయాలని ఇంజినీరింగ్ ఇఇ మట్ట బెనర్జీకి సూచించారు. ఈయనతో పాటు సచివాలయ అసిస్టెంట్ ఇంజినీర్ వంశీ, ఉపాధ్యాయులు బాలక రామారావు, రంకిణి రామారావు, యాగాటి త్రినాధరావు ఉన్నారు.


అవగాహన కల్పిస్తున్న వెంకటేష్

సైబర్ మోసాలపై అప్రమత్తం

ఆమదాలవలస : సైబర్ మోసాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక అక్షరాస్యత సిఎఫ్ఎల్ కో-ఆర్డినేటర్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) అన్నారు. మండలంలోని చిట్టివలసలో ఆర్‌బిఐ పథకంలో భాగంగా యూనియన్ బ్యాంకు సౌజన్యంతో ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సంస్థ కార్యక్రమంలో భాగంగా ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలానా బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామంటూ ఎవరైనా ఫోన్లు చేసి అకౌంటు వివరాలను అడిగితే సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అటువంటి వారికి ఇవ్వవద్దని సూచించారు. అలాగే ఎటిఎంల్లో అపరిచితులకు డబ్బులు విత్ డ్రా చేయమని కార్డును ఇవ్వరాదని సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్.రామారావు, సిఎఫ్ఎల్ సిబ్బంది రామారావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

నందిగాం: మండలంలోని పేరుకుపోయిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జనసేన నాయకులు ముదిదాన పూర్ణచంద్ర కోరారు. ఈ మేరకు ఎంపిడిఒ జి.శివప్రసాద్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. మండలంలోని మండలం దీనబంధుపురం పంచాయతీలో మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండడంతో అవస్థలు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మండలం అధ్యక్షులు తాడేల చిరంజీవి, సలాసాన షణ్ముఖ, పుసుపురెడ్డి సోమేశ్వరరావు, పల్ల బాలకృష్ణ పాల్గొన్నారు.